# కుర్మిద్ద గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

**కల్వకుర్తి,మే 11,నవభూమిన్యూస్ కల్వకుర్తి:-** శ్రీ రామ రామ రామేతి రమే రామే మనోహారే సహస్ర నామతతుల్యం రామనామ వరాననే...అంటూ కుర్మిద్దలో శ్రీశ్రీశ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం నాడు కన్నుల పండుగ జరిగింది. పచ్చని పందిర్లు, శోభాయమానమైన విద్యు త్ దీపాలతో దేదివ్యమానంగా లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం విరాజిల్లుతోంది.ఆదివారం ఉదయం సుప్రభాతం,స్వామివారికి విశేష అభిషేకం, విశ్వేక్షణ ఆరాధన, పుణ్య హవాంఛనం, అంకురోపణ, ధ్వజరోహణ, హెరీమము, అన్నదాన వితరణ, నివేదన నీరాజనం తీర్థ ప్రసాద వియోగం కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి.ఈ పూజత్సోవాల్లో కుర్మిద్ద గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులైయ్యారు. స్వామి వారి దర్శణనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ ఆలయ చైర్మన్ పుల్లగూర్ల కృష్ణారెడ్డి, ఆలయ పాలకమండలి సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ అన్ని ఏర్పాట్లను చేపట్టారు.ఆలయ చైర్మన్ పుల్లగూర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూకుర్మిద్దలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహెూత్సవం, అంగరంగ వైభవంగా జరిగిందని గ్రామంలోని పెద్దలందరు సహకరించారని అన్నారు.అదేవిధంగా ఆలయంలో ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహించాలనీ ఆలయ కమిటీ సభ్యుల ద్వారా చర్చించి త్వరలోనే ప్రారంభిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు,యువకులు,భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఒత్తిడిని జయిస్తే విజయం తథ్యం

### ప్రముఖ సైకాలజిస్ట్ సింధు చిట్టిబోయిన



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 11** విద్యార్థులు పరీక్షల్లో ఒత్తిడి జయించడం నేర్చుకుంటే విజయాలు సులభంగా లభిస్తాయని ప్రముఖ సైకలాలజిస్ట్ స్టూడెంట్ కౌన్సిలర్ సింధు చిట్టిబోయిన అన్నారు. మండలంలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో ఆదివారం విద్యార్థులకు, విద్యార్థుల మానసిక ఆరోగ్యం అనే అంశంపై రెండు రోజులపాటు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె విద్యార్థులకు అండర్స్టాండింగ్ ఆఫ్ ఆటిట్యూడ్ అనే అంశాలపై పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శ్వాస మీద నియంత్రణ, డి బ్రీతింగ్ టెక్నిక్స్ ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్న చిన్న విషయాలకు కలవరం చెందడం, ఒత్తిడికి లోన ఇవ్వడం ద్వారా నియంత్రణ కోల్పోతారని ఆమె అన్నారు. తమ సామర్థ్యం పై పూర్తిగా నమ్మకం ఉంచుకొని పనులు మొదలు పెట్టడం ద్వారా విజయాలను సాధించవచ్చు అని ఆమె తెలిపారు.. ఇది వర్క్ షాప్ లో మరో సైకాలజిస్ట్ రాజేశ్వరి బస్తి విద్యార్థులకు ఆలోచన విధానం ప్రవర్తన విజయవని అంశాలపై విద్యార్థుల పలు సలహాలు సూచనలు అందించారు.

# టీఎస్ ఎఫ్ సెట్ ఫలితాలలో రేస్ ప్రభంజనం

- రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు
- విద్యార్థులను అభినందించిన బాణాల వసంత వెంకటరెడ్డి



**కోదాడ మే 11(నవభూమి ప్రతినిధి)** టీఎస్ఎఫ్ సెట్ ఫలితాలలో రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటారని విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం టీఎస్ ఎఫ్ సెట్ ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇంజనీరింగ్ కోర్సుల ఫార్మసీ ప్రవేశాల కొరకు మే మొదటి వారంలో ఎంట్రన్స్ నిర్వహించారు. ఈ ఫలితాలలో పట్టణానికి చెందిన రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన తిప్పన రోహిత్ రెడ్డి1302,పోసాని వంశీ1881, పల్లా సూర్య ప్రకాష్ 2976, యలగొండ దీపిక 3125, కట్టమూరి కీర్తన 4410, బాణాల మహా శ్రీ కౌశిక్ 4871,కుసుమ వీక్షిత 4921, జనగం ఓజస్వి 5472, సయ్యద్ హుజాఫ 5956, కొండ చక్రధర్ గౌడ్ 6338, అక్కినేపల్లి గగన్ కుమార్ 6482, కుంటి గొర్ల మణికంఠ 6635, షేక్ అంజుమ్7731,బి.శివజ్యోతి7840, షేక్ సమీర్8656, బానోతు మధు ప్రసాద్ 8934, ఇ. సన్నీ 9688 ర్యాంకులు సాధించారు. మెడికల్ విభాగం నుండి సన్నపరెడ్డి సిరి 8245, మహమ్మద్ మొహిసిన్ 9745 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి అభినందించి మాట్లాడారు. జాతీయ, రాష్ట్ర స్థాయి ఎంట్రన్స్ ఫలితాలలో రేస్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని భవిష్యత్తులో మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇటీవల ఇంటర్మీడియట్ బోర్డ్ విడుదల చేసిన పరీక్ష ఫలితాలలో కూడా రేస్ కళాశాల నుండి రాష్ట్ర స్థాయి మొదట ర్యాంకు సాధించారని గుర్తు చేశారు. మెరుగైన విద్యను అందించేందుకే నిరంతరం కృషి చేస్తున్నామని , ఉత్తమ ఉపాధ్యాయులతో బోధన చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా కళాశాల ఎక్కడ రాజీ పడకుండా విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ , అధ్యాపకులు పాల్గొన్నారు.

## కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత ప్రకృతి వైద్య శిబిరం







**మహబూబాబాద్ టౌన్, మే 11, నవభూమి ప్రతినిధి:** కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం 6 నుంచి 7 గంటల వరకు ఉచిత ప్రకృతి వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నేచర్ క్యూర్ వైద్య నిపుణులు డాక్టర్ జె.వి.ఎన్. చారి హాజరై యోగాసనాలు, ప్రాణాయామం గురించి శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ, సభ్యులకు ప్రకృతి సంబంధిత ఆరోగ్య అంశాలను ఉచితంగా నేర్పించడం అభినందనీయమని, వాకర్ సభ్యులందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, తద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకునే వారమవుతామని అన్నారు. శిక్షణ ఇచ్చిన డాక్టర్ చారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు నామి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, నల్లు దేవేందర్ రెడ్డి, శ్యామల శ్రీనివాసరెడ్డి, మధుసూదన్, మేడ వెంకటేశ్వర్లు, పూజారి వెంకటేశ్వర్లు, మోహన్, వేముల రవీందర్, వాసం నాగేశ్వరరావు, ధనసరి పగడయ్య, పరమాత్మ చారి, రవి, రామకృష్ణ, సజ్జన వెంకటేశ్వర్లు, శ్రీధర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాతృ దినోత్సవాన్ని నిర్వహించిన మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల వెంకటేష్





**కల్వకుర్తి,మే11,నవభూమి:-**కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్ మండల కేంద్రంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సౌజన్యంతో కల్వకుర్తి నియోజకవర్గంలోని 3280 మంది గర్భిణీ స్త్రీలను గుర్తించి మాతృ దినోత్సవం సందర్భంగా గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా,పౌష్టికంగా ఉండాలని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా మందులను(మెడికల్ కిట్లు) పంపిణీ చేసే కార్యక్రమాన్ని కడ్తాల్ మండలానికి కేంద్రంలో ఆదివారం రోజు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, తెలంగాణ మాజీ కార్పొరేషన్ చైర్మన్ రజిని సాయిచంద్,మాజీ జడ్పీటీసీలు విజితా రెడ్డి,దశరథ్ నాయక్,డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ సర్పంచ్లు ఎల్ ఎన్ రెడ్డి, గోపాల్ నాయక్, జ్యోతయ్య, పార్టీ మండల అధ్యక్షులు పరమేష్ ,శంకర్,శ్రీనివాసులు గుప్తా,తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ మరియు వివిధ మండలాల మాజీ ప్రజా ప్రతినిధులు ,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, డాక్టర్ ఉప్పల అనిల్ ,డాక్టర్ భావన తదితరులు పాల్గొన్నారు.

### సృష్టికి మూలం అమ్మ...

# అమ్మ రుణం కోటి జన్మలెత్తిన తీర్చలేనిది

- మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రజని సాయిచంద్





**కడ్తాల్ మే 11,నవభూమి:-**ప్రపంచంలో అమ్మలేని ఊరు గ్రామం దేశం లేదని సృష్టికి మూలమే తల్లి అని మాజీ ఐపీఎస్ అధికారి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రజిని సాయిచంద్ అన్నారు.ఆదివారం మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్ అధ్యక్షతన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కడ్తాల పట్టణంలోని స్థానిక అంగన్వాడీ సబ్ సెంటర్లో మండలంలోని గర్భిణీ మహిళలకు న్యూట్రీషియన్, మెడికల్ కిట్లను తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తో కలిసి వారు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ,అమ్మతనం మాటల్లో వర్ణించలేనిది.అక్షరాల్లో రాయలేనిది"అమ్మ ప్రేమ అమ్మ"ఈ సృష్టిలో తీయ్యని పదం.. వెలకట్టలేని అమ్మ ప్రేమ.. అపూర్వమైన బంధం అమ్మ ఈ జన్మలో మనం చూసే ఆస్వాదించే ప్రతి సమయం ప్రతీ క్షణం మన మాతృమూర్తి అమ్మ చూపే అనురాగం మరెవ్వరు చూపలేరనీ వారన్నారు. అమ్మ చూపే ఆప్యాయతలో ఇంకెవ్వరు సాటిరారు. నా జీవన ప్రయాణంలో అనునిత్యం నన్ను దీవిస్తూ,నన్ను ప్రేమించే నా అమ్మ అని వర్ణించారు.ప్రస్తుత తరుణంలో యువత చెడు అలవాట్లకు బానిసై అమ్మతనాన్ని మరచి కొంతపుంతలు తొక్కుతున్నారని అలాంటి వారిని ఆ దైవమే రక్షించాలని అన్నారు.భారతదేశం సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని




మాతృమూర్తి గొప్పతనాన్ని ఆనాడే సమాజానికి చాటి చెప్పారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సుమారు 240 గర్భిని మహిళలకు మెడికల్ కిట్లను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సతీమణి మంజుల,కుమారుడు కోడలు అనిల్ భావన,మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ జెడ్పిటిసిలు జరుపుల దశరథ్ నాయక్,విజితా రెడ్డి,చంద్రమౌళి,లచ్చి రామ్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## వెండి ఆభరణాల అలంకరణలో లక్ష్మీనృసింహస్వామి



**మంగపేట, మే 11(నవభూమి):** మల్లూరు హేమచల లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భాగంగా ఆదివారం లక్ష్మీనృసింహస్వామి వారిని అర్చకులు వెండి ఆభరణాలతో అలంకరించారు. వెండి ఆభరణాలతో స్వామి వారుభక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం రోజున స్వామి వారి కళ్యాణం జరుగనుండటం తో కల్యాణానికి వెండి ఆభరణాలతో ముస్తాబైన స్వయంభుగా వెలసిన లక్ష్మీ నరసింహ స్వామి వారు పూజలు అందుకుంటున్నారు.

## స్వామి వారికి మూడు వెండి కిరీటాలు( బంగారు పూత) బహుకరణ



**మంగపేట, మే 11(నవభూమి):** మంగపేట మండలం మల్లూరు లోని శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హైదరాబాద్ కు చెందిన కారంపూడి రుక్మిణి వారి కుమారుడు పవన్ కుమార్ చార్యులు మనవడు మనవరాళ్లు శ్రీనివాస విరంచి, శ్రీ సాంద, సింధులు కలిసి స్వామి వారి మీద ఉన్న భక్తికి 726 గ్రాములు ఉన్న మూడు వెండి కిరీటాల( బంగారు పూత పూసిన)ను స్వామివారికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యనారాయణ, ఆలయ చైర్మన్ సురేష్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేశం కోసం సైన్యం - సైన్యం కోసం మేము

### జవాన్లకు మద్దతుగా మండలంలో భారీ ర్యాలీ

**మంగపేట, మే 11(నవభూమి):**భారత్-పాక్ యుద్ధం నేపథ్యంలో సైనికులకు మద్దుతుగా మండలంలోని 25 పంచాయతీలకు చెందిన సుమారు 5 వందల మంది రాజకీయ పార్టీల నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మహిళా, గిరిజన, యువజన, కుల సంఘాలు ఆదివారం మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించి జాతీయ జండాలు పట్టుకుని 'జంగ్ ర్యాలీ' నిర్వహించారు. మండలంలోని అకినేపల్లి మల్లారం నుండి కమలాపురం వరకు సుమారు 5 వందలకు పైగా ద్విచక్రవాహనాలతో 25 పంచాయతీల గ్రామాల్లో తిరుగుతూ భారత సైనికులకు మద్దతుగా నినాదాలు చేస్తూ జాతీయ జండాలను చేతబూని భారత్ మాతాకి జై, జై శ్రీరాం, పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినదిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ద్విచక్ర వాహన ర్యాలీకి అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతూ వారికి మద్దుతుగా గ్రామాల్లో పాల్గొంటూ సైనికులకు శౌర్యానికి జేజేలు పలికారు. అనంతరం కమలాపురం అంబేద్కర్ సెంటర్ లో మానవహారంగా ఏర్పడి 'ఆపరేషన్ సిందూర్' లో అసువులు బాసిన భారత వీర జవాన్లకు నివాళులర్పించారు.





### ఘనపూర్ నవాబ్ పేట ప్రధాన కాలువ

# పూడికతీత పనుల పరిశీలన

- ఎండను సైతం లెక్క చేయకుండా క్షేత్ర స్థాయిలో పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే
- వేగంగా పూడికతీత, చెట్ల తొలగింపు జూన్ 30నాటికీ పనులు పూర్తి చేయాలి
- మాజీ ఉప ముఖ్య మంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి
- జులైలో రైతులకు నీరు అందించాలి






**జనగామ నవభూమి ప్రతినిధి మే 11** అధికారులు, కాంట్రాక్టర్ సమన్వయంతో పని చేసి అనుకున్న టైంలో పనులు పూర్తి చేయాలని స్టేషన్ఘనపూర్ నియోజకవర్గంలో ప్రతీ ఎకరానికైన రెండు పంటలకు గోదావరి జలాలు అందించే బాధ్యతను తీసుకుంటా ఆని మాజీఉపముఖ్యమంత్రి, స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే కడియం.శ్రీహరి అన్నారు. ఆదివారం రఘునాథపల్లి మండలం శ్రీమన్నారాయణ పురం, కంచనపల్లి గ్రామాల వద్ద ఘనపూర్ నుండి నవాబ్ పేట ప్రధాన కాలువ పూడికతీత చెట్ల తొలగింపు, లేవలింగ్ పనులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి నీటి పారుదల శాఖ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లు,స్థానిక నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలోపరిశీలించారు. ఈసంద ర్భంగా కంచనపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథులుగాఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.ఘనపూర్ నుండి నవాబ్ పేట ప్రధాన కాలువ మారమ్మత్తు పనులు వేగంగాజరుగుతున్నాయని ప్రధాన కాలువతో పాటు 10డిస్ట్రిబ్యూటరీస్లు, సబ్ కెనాల్స్లో పూడికతీత, చెట్ల తొలగింపు, లేవలింగ్ పనులు ముమ్మరంగా జరుతున్నా యన్నారు.శ్రీమన్నారాయణపురం వద్ద ఇసుక మేటల తొలిగింపు,చెట్ల తొలగింపు కంచనపల్లి వద్ద కెనాల్పై బ్రిడ్జ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ వర్షాకాలం యాసంగి వరకు ఈకాలువ ద్వారా రెండుపంటలకు సాగు నీరుఅందిస్తా వచ్చే యాసంగి వరకు మొత్తం కెనాల్ సిసి లైనింగ్ పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఒకసారి సిసి లైనింగ్ పూర్తి అయితే రానున్న 50 ఏళ్ల వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మన పంట పొలాలకు సాగు నీరు అందు తుందని తెలిపారు. కంచనపల్లి గ్రామంలో ఇప్పటికే సుమారు 85లక్షల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. కంచన పల్లి గ్రామానికి60ఇందిరమ్మఇల్లు మంజూరు అయ్యాయని రెండవవిడతలోమరో40ఇల్లు మంజూరు ఇస్తానని తెలిపారు. కంచనపల్లి నుండి బాంజీపేటవరకు త్వరలోనేబీటిరోడ్డు మంజూరు.చేస్తానని హామీనిచ్చారు. దీన బండ నుండి కమలాపురం వరకు అదనపు విద్యుత్ పోల్స్ ఏర్పాటుకు ఎంపీ నిధుల నుండి మంజూరు ఇప్పిస్తానని అన్నారు. అన్ని పనులు ఒకేసారి చేయడం అంటే కష్టమని రానున్న 3ఏళ్లలో కంచనపల్లి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని వెల్లడించారు.నియోజక వర్గ%శీ%లో గతనాయకులు చేతకానిదద్దమ్మలు ఉండేవారని విమర్శించారు.10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్కరికీ ఒక ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. కానీ ఇందిరమ్మ రాజ్యంలో నియోజకవర్గానికి 3వేల500ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయన్నారు. కొంత మంది కావాలని రాజకీయం చేస్తున్నారని, అయినా చెత్త మాటలు మాట్లాడే వారి మాటలనుపట్టించు కోవాల్సిన అవసరం లేదని అన్నారు. బిఆర్ఎస్ అధికారం కోల్పోయిన అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వంపైన విష ప్రచారం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణలో బాగుపడ్డది ఒక్క కల్వకుంట్ల కుటుంబం మాత్రమేనని అన్నారు. ఒక్క వారికే వేల కోట్ల ఆస్తులు, వందల ఎకరాల భూములు, లగ్జరీ ప్యాలెస్లుఎలావచ్చాయనిప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.ఈకార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు ఎస్ఈ సుధీర్, ఈఈ వినయ్ బాబు, డీఈ రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు.రాంబాబు,మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఇతర అధికారులు తదితరులుపాల్గొన్నారు.

## సోషల్ మీడియా సమావేశంలో కడియం శ్రీహరి

**స్టేషన్ ఘనపూర్** నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సోషల్ మీడియా సమావేశంలో వరంగల్ ఎంపి డాక్టర్ కడియం.కావ్య, మాజీ ఉప ముఖ్య మంత్రి స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే కడియం.శ్రీహరిలు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడుతున్న దృశ్యం పోటోలు






నవభూమి
www.navabhoomi.in
5
హైదరాబాద్
సోమవారం
12 మే 2025



## ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి మాత్రమే కేటాయించాలి

**మంగపేట, మే 11(నవభూమి ):**ములుగు జిల్లా మంగపేట మండలం లో ఇరవై ఐదు గ్రామ పంచాయతీలలో నివసిస్తునటువంటి ఎస్సి ఎస్టీలాకు నిరుపేదలను గుర్తించి ఇండ్లు లేని వారికి రాజకీయ జోక్యం లేకుండా అధికారులు ఫీల్డ్ సర్వే చేసి ఇండ్లు కేటాయించాలి మరియు రేకులు వేసుకొని గోడలవలే భరకాలు కట్టుకొని కుటుంబాలు నివసిస్తునటువంటి వారికి మాత్రమే ఈ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ స్పందించి మంగపేట మండలం లోని మంగపేట మండల కేంద్రం లో దళిత గిరిజన నాయకులు హాజరైనారు ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల సురేష్ మాదిగ మాట్లాడుతూ మండలం లోని ఇరవై ఐదు గ్రామ పంచాయతీల నుండి వచ్చిన లిస్ట్ పేర్లను అధికారులు పరిశీలించి ఇండ్ల దగ్గరకి వెళ్లి చూచి ఆ ఇండ్లను చూచిన తరువాత వచ్చిన పేర్లను సెలక్ట్ చేయాలి లేకుంటే ఇండ్లు లేని పేదవారికి అన్యాయం జరుగుతుంది ప్రభుత్వం ఇస్తున్నది పేద వారికీ మాత్రమే ఇవ్వాలి ఇవ్వని యడల ఇండ్లు కట్టుకునుటకు పేద కుటుంబాలు ఇండ్లు కట్టుకొనుటకు దూరంమౌతారు అని దళిత గిరిజన నాయకులు డిమాండ్ చేస్తున్నారు ప్రభుత్వం ఇచ్చే పథకాలు ముందుగా నిరుపేద కుటుంబాలకు మాత్రమే చెందాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో దళిత గిరిజనులు పాలుగోన్నారు ముఖ్యం గా ఉద్యోగంలు మరియు బిల్లింగులు ఉన్న వారి పేర్లను వచ్చిన లిస్ట్ లో తొలగించాలి.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ లంజపెల్లి సారయ్య మాదిగ గుండేటి జంపయ్య, లంజపెల్లి చిన్న శ్రీను మాదిగ పాల్గొన్నారు.

## వాగు ఒడ్డుగూడెంలో వడదెబ్బతో ఒకరు మృతి



**మంగపేట,మే 11(నవభూమి ):**మంగపేట మండలంలో ఎండల దృష్ట్యా ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరుగుతున్నాయి. మంగపేట మండలం పెరుగుతున్న ఎండల తీవ్రతకు వడదెబ్బకు వాగొడ్డు గూడెం గ్రామానికి చెందిన బుడుగుల పిచ్చయ్య(70) అస్వస్థత గురయ్యాడు.దీనితో అయనను భద్రాచలంలోని సామాజిక దవాఖానకు మూడు రోజుల క్రితం తరలించారు. వైద్యం కోసం ప్రయత్నించగా వడ దెబ్బ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన ఆదివారం బుడుగుల పిచ్చయ్య మృతి చెందాడు.

## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

### యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కా.అక్కల బాపు యాదవ్



**కాటారం,మే 11 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహర్ మండలం ఇప్పలపల్లె గ్రామంలో భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు.యువైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు,ఏంసిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కా.అక్కల బాపు యాదవ్ మాట్లాడుతూ.. దేశంలో ఒక వైపు నిరుద్యోగం పెరుగుతుందని,ప్రభుత్వ రంగ సంస్థలు మూతలు పడుతున్నాయని,ఇంకొక వైపు మతం పేరిట ఉగ్రవాదం ఎగురుతూ అరాచకాలు చేస్తున్నారని ఆరోపించాడు.అందులో భాగంగానే పహల్గాంలో 26 మంది పర్యాటకుల ను ఉగ్ర వాదులు చంపడం తో ఇప్పుడు పాకిస్థాన్ కు మన దేశంతో యుద్ధం కొనసాగుతుందని, ఉగ్రవాదం ను పెంచే ఏ మత తత్వ వాది నైన ఏంసిపిఐ,యువైఎఫ్ఐ గట్టిగా వ్యతి రేఖిస్తుందని పేర్కొన్నాడు.అట్లాగే మతతత్వ ఉన్మాదం ను రూపుమాపడానికి అందరూ కృషి చేయాలి అని అన్నారు.ఇంకా కార్మిక హక్కుల కోసం మే 20 సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరాడు.వరంగల్ లో మే 26,27,28 తేదీల్లో జరిగే భారత మార్క్సిస్టు కమ్యూనిస్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలకు అందరూ సహకరించి హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎడ్ల రామయ్య,గొట్టం ఎల్లయ్య,గుంటి బాపు,దయ్యం పోచయ్య,జంగ సత్యనారాయణ, తోట రాజయ్య,ఎండీ సయ్యద్,అంగోశిలానాయక్, గుంటీ నాగరాజు,టేకు ఎల్లయ్య,గుంతి లక్ష్మయ్య, చేద నారాయణ,గొట్టం లక్ష్మి నారాయణ,కాలేని రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు





**కాటారం,మే 11 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని చింతకాని రోడ్ లో ఆదివారం రోజున మోత్కూరి శ్రీనివాస్ ఏర్పాటు చేసిన నూతన సంజీవని హాస్పిటల్ ను ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి, ఆసుపత్రిని ప్రారంభించారు.అనంతరం మంత్రి శ్రీధర్ బాబు ఆసుపత్రి యాజమాన్యం కు శుభాకాంక్షలు తెలియజేశాడు.అనంతరం ఆసుపత్రి యాజమాన్యం మంత్రి శ్రీధర్ బాబు ను శాలువాతో సత్కరించి,పూల బొకే తో శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**కాటారం,మే 11 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దన్వాడ గ్రామానికి చెందిన తులిసేగారి రాజాలింగు రెండు రోజుల క్రితం గారెపల్లి లో రోడ్ ప్రమాదంలో మరణించగా విషయం తెలుసుకున్న మంత్రి శ్రీధర్ బాబు ఆదివారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# చదివే కళలు కేరాఫ్ అడ్రస్ ప్రభుత్వబడులు

◆ పాఠశాలల్లో.వేసవి శిక్షణ శిబిరాల్లో వ్యక్తిగత వైపుణ్యలకు సోపానాలు ◆ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి మే 11** సర్కార్ బడులకు పోమనే రోజులు పోయి. వేసవి సెలవుల్లో కూడా విద్యార్థుల%శీ%తా కలసి మెలసి ఆహ్లాదంగా ఉండే విధంగా ప్రభుత్వ బడుల్లోనే గడిపే రోజులు ఇప్పుడు వచ్చాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.ఈసంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,విద్యార్థులకు ఉన్నతమైన చదువు పౌష్టిక ఆహారం అందించడంతో పాటు నేడు ప్రభుత్వ పాఠశాలలు కళలకు కేర్ ఆఫ్ అడ్రస్గా మారుతున్నాయ%శీ%టే అతిశయోక్తి కాదన్నారు.ఒకప్పుడు బడి అంటే చదువు మాత్రమే. కానీ నేడు చదువు ఒక్కటే కాదు వివిధ రకాల ఆట పాటలు కళలతో వేసవి సెలవుల్లో మన ప్రభుత్వ పాఠశాలలు కళకళలాడుతున్నాయన్నారు చాలా గ్రామీణ ప్రాంతాల్లో వేసవి సెలవులు వచ్చాయంటే పిల్లలు వారి అమ్మమ్మ ఇంటికో నానమ్మ ఇంటికో పోయే వాళ్ళు కొందరయితే చాలా మంది వారి ఆర్థిక పరిస్థితి దృష్ట్యా.తల్లిదండ్రులతో పాటు ఏఏ కూలీకోవెళ్లేవాళ్ళులేకపోలేదన్నారు.ఇలాంటి వాతావరణం పోయి ప్రతీ విద్యార్థిలో ఏదొక ప్రతిభ దాగి ఉంటుందని దాన్ని బయటకు తీసి అందులోనే శిక్షణ ఇప్పించి%శీ%దన్నారు.ఆకళతో ఉన్న వారికి ఆర్థికంగా ఉపయోగ పడాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం యంగ్ ఇండియా వేసవి శిక్షణ తరగతులను ప్రారంభించిందన్నారు.జిల్లాలోప్రారంభమైన ఈశిక్షణ తరగతుల గురించి..జిల్లా కలెక్టర్ మాటల్లోనే తెలిపారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో రోజురోజుకూ చదువుల్లో ర్యాంకులు, మార్కులే ప్రాధాన్యంగా మారి పోయాయన్నారు.చిన్నారులు ఎక్కువ సమయం పుస్తకాలతో పాటు టీవీలు, మొబైల్ ఫోన్లకు అతుక్కుపోతుడంటంతో వారి మెదళ్లలో ఊహాశక్తి, సృజనాత్మకత తగ్గిపోతోందన్నారు.ఏడాది పొడవునా పుస్తకాలతో కుస్తీపట్టే విద్యార్థులు, వేసవి సెలవుల్లో సమ్మర్ క్యాంప్ల ద్వారా ఎన్నో కొత్త నైపుణ్యాలు నేర్చుకోవాలని ప్రభుత్వ ఆలోచనతో వేసవి సెలవుల్లోనూ విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు వ్యక్తిత్వాన్ని మెరుగుపరుచాలని ప్రభుత్వం వేసవి శిక్షణ శిబిరాలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు.మన జిల్లాలో కేజీబీవీచౌడారంలో మే5వ తేదీన ప్రారంభమైన నివాస వేసవి కాల శిబిరం15రోజుల పాటు జరుగుతుంది అని తెలిపారు.6వ తరగతి నుండి 11వ తరగతి వరకు చదువుతున్న బాలికలు ఈ శిబిరంలో పాల్గొనడానికి అర్హులని, ఇప్పటి వరకు దాదాపు 56 మంది బాలికలు వివిధ కళల్లో శిక్షణ పొందుతున్నారన్నారు.15 రోజుల పాటు నృత్యం, సంగీతం ,క్రీడలు,యోగా స్పీడ్ మ్యాథ్స్, స్పోకెన్ ఇంగ్లిష్ వంటి కార్యాచరణల్లో శిక్షణ ఉంటుందన్నారు.నిపుణులైన సిబ్బందితో సంరక్షకుల పర్య వేక్షణలో స్నేహపూర్వక వాతావరణంలో క్యాంపు నిర్వహణ జరుగుతోందన్నారు.క్యాంపు కోఆర్డినేటర్గా రాణి రజితలు కేజీబీవి,ప్రత్యేక అధికారిణులుగా,క్యాంప్లో ఎస్వోలు,పిఈటీలు, సీఆర్టిలు,పిజీసీఆర్టిలు, నైట్ వాచ్ వుమన్లు నైట్ డ్యూటీలో కూడా ఉంటారని తెలిపారు.8 నుంచిప్రారంభమైన యంగ్ ఇండియా వేసవి శిబిరాలు తెలిపారు



విద్యార్థుల అంతర్గత సామర్థ్యాలను, సృజ నాత్మకత నైపుణ్యాలను గుర్తించి వాటికి పదును పెట్టడమే లక్ష్యంగా తొలిసారిగా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో యంగ్ ఇండియా వేసవి శిక్షణ శిబిరాలను నిర్వ హించ తలపెట్టిందన్నారు.అందుకను గుణంగా ఈనెల 8 వ తేదీ.నుండి జిల్లాలో 72 ఉన్నత,9 ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఈ క్యాంపులను నిర్వహిస్తున్నానన్నారు.6నుంచి 17ఏళ్లలోపు ఉన్న బాలబాలికలు ఉదయం8 నుంచి11 గంటల వరకు ఇలా 15 రోజులపాటు శిక్షణ తీసుకుంటారన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు,సీనియర్ ఉపాధ్యాయుడు ప్రతి రోజు ఈశిబిరాలను దగ్గరుండి పర్యవేక్షిస్తారన్నారు. వివిధ అంశాలపై శిక్షణ ఇస్తానన్నారు.పిల్లల ఆసక్తి కనుగుణంగా కుట్లు,అల్లికలు,ఇండోర్ గేమ్స్, బొమ్మలు తయారు చేయడం,చిత్ర లేఖనం, డ్యాన్స్,సంగీతం,డ్రమ్స్ వాయించడం పాటలు పాడడం, ఏకపాత్రాభినయం మిమిక్రీ, స్కిట్స్, మైమ్, యాంకరింగ్ స్పోకెన్ ఇంగ్లిష్,వేదిక్ గణితం,మౌలిక కంప్యూటర్ పరిజ్ఞానం,కథలుచెప్పడం,రాయడం,చేతి రాత అభివృద్ధి పరుచుకోవడం,వ్యక్తిత్వ వికాసం,సైన్స్ఎగ్జిబిట్స్ తయారు చేయడం,సామాజిక సేవ,తెలంగాణ సాంప్రదాయ కళలపై శిక్షణఇవ్వనున్నరన్నారు.చివరిరోజు పోటీలు నిర్వహించి..గెలుపొందిన వారికి బహుమతులను కూడా అందిస్తారన్నారు.శిక్షణకి హాజరవుతున్న విద్యార్థులకు స్నాక్స్ కూడా అందిస్తున్నారు.మొత్తం జిల్లాకి సంబందించి చోడరాం కేజీవీబీలో56మంది బాలికలు నివాస వేసవి శిక్షణ తరగతులకు హాజరువుతుండగా.వారి కోసం మొత్తం రిసోర్స్ పర్సన్లు10మందిని నియమించడం జరిగిందన్నారు.యోగ,స్పీడ్ మాథ్స్, పెయింటింగ్, స్పోకెన్ ఇంగ్లీషుకు 2500 చొప్పున, డాన్స్ మ్యూజిక్ కంప్యూటర్ స్కిల్స్ స్పోర్ట్స్ కి 5000 చొప్పున, క్యాంప్ కోఆర్డినేటర్ అసిస్టెంట్ కోఆర్డినేటర్లకు 5000,3500 చొప్పున గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతున్న దన్నారు.అలాగే బాలికల కోసం 100 మంది కొరకు మొత్తం జిల్లా విద్యా శాఖ నుండి1,96,000 రూపాయల ను ఖర్చు చేస్తున్నదన్నారు.డే క్యాంప్లో ఇద్దరు ట్రైనర్స్కి3000 చొప్పున, కుకింగ్ హెల్పర్కి1000రూపాయల







చొప్పున గౌరవ వేతనం అందిస్తుండగా,ఒక క్యాంప్ లోని 50 మంది బాలబాలికలకు గాను 11250 చోప్పున, వంద మంది కి 22500 ఖర్చు చేస్తున్నదన్నారు కేజీవీబీ జఫర్గడ్ మహాలక్ష్మిని ఇప్పుడు8వతరగతిఈసమ్మర్ క్యాంపులో చాలా కళలను నేర్పిస్తున్నారు. చాలాఆసక్తిగా ఉంటున్నాయని యోగ,డాన్స్ స్పోకెన్ ఇంగ్లీష్, పాటలు పాడటం, స్కిల్స్ కంప్యూటర్ చాలా నేర్పిస్తున్నారని ఇవే కాకుండా ఇక్కడ పెడుతున్న ఫుడ్ కూడా చాలా బాగుందన్నారు.ఈసమ్మర్ క్లాస్లలో డాన్స్, చెస్, క్యారామ్స్ నేర్చుకుంటున్నానని ప్రయివేట్గా డాన్స్ క్లాస్కి పోవాలి అంటే బాగా డబ్బులు అడిగారనీ ఇక్కడ ఫ్రీగా నేర్చుకుంటున్నామని, మాకు చాలా ఉపయోగ పడుతున్నాయాన్నారు. ఈశిక్షణ తరగతులు.కొత్త దోస్తులు కూడా పరిచయ మయ్యారని ఇటుకాలపల్లి జడ్పీ8వతరగతి విద్యార్థిని శాహేద్ తెలిపారు.

# అత్యంత శక్తి వంతమైన ప్రచార సాధనం సోషల్ మీడియా

◆ ప్రస్తుతం యువత అడిక్ట్ అయిపోయింది ◆ రాజకీయ రంగంలో ప్రముఖ పాత్రను పోషిస్తోంది ◆ బిఆర్ఎస్ సోషల్ మీడియా అబద్దాల ప్రచారం చేస్తోంది

◆ వరంగల్ ఎంపి,డాక్టర్,కడియం.కావ్య

**జనగామ నవభూమి ప్రతినిధి మే 11** ప్రజాసంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేయడంలో సోషల్ మీడియా సమన్వయకర్తలదే ముఖ్యపాత్రని వరంగల్ ఎంపి డాక్టర్,కడియం.కావ్య కొనియాడారు.ఈసందర్భంగా వరంగల్ ఎంపి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.ప్రతిపక్షాల అసత్య ప్రచాలను తిప్పికొట్టాలన్నారు.కడియం కుటుంబమంతా వెన్నంటే ఉండి నిస్వార్థంగా పనిచేస్తున్న సోషల్ మీడియా వారియర్స్కి హృదయపూర్వక ధన్య వాదాలు తెలుపుతున్నామన్నారు.పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు.అత్యంత వేగంగా సమాచార సేకరణకు సోషల్ మీడియా ఆయుధంగా మారిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్యలు తెలిపారు.స్టేషన్ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్లో శనివారం ఏర్పాటు చేసిన స్టేషన్ ఘనపూర్ సోషల్ మీడియా వారియర్స్ వర్క్ షాప్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్ ఎంపీడాక్టర్ కడియం.కావ్య టీపిసిసి సోషల్ మీడియా ఇంచార్జ్ మన్నే సతీష్లు ముఖ్య అతిథిలుగా పాల్గొని మాట్లాడారు.ప్రస్తుతం వార్త ప్రసార సాధనాలతో అవసరం లేకుండా ప్రపంచంలో ఎక్కడ ఎమి జరిగిన సోషల్మీడియా ద్వారా క్షణాలలో తెలిసిపోతుందన్నారు.అందుకే సోషల్ మీడియా అత్యంత శక్తివంతమైన సాధనంగా మారిందని, ప్రస్తుతం యువత సోషల్ మీడియాకు అడిక్ట్ అయిపోయారని అన్నారు. రాజకీయ రంగంలో సైతం సోషల్ మీడియా ప్రముఖ పాత్ర పోషిస్తోందని వెల్లడించారు. అందుకే కొన్ని రాజకీయ పార్టీలు సోషల్ మీడియాపై వందల కోట్లు ఖర్చు చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో బిఆరఎస్ పార్టీ అధికారం కోల్పోయాక సోషల్ మీడియాను ఆయుధంగా మార్చుకొని విదేశాలలో కార్యాలయాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ సైతం సోషల్ మీడియాను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అందులో భాగంగానే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే మెదటిసారిగా నిర్వహించినట్లు వెల్లడించారు.సోషల్మీడియా వారియర్లు స్థానిక మండల,గ్రామనాయకులు కలుపు కొని వెళ్లాలని, వారిని ప్రోత్సాహించాలని సూచించారు. స్థానిక నాయకత్వం వారికీ అండగా నిలవాలని తెలిపారు. సోషల్ మీడియా, యువజన కాంగ్రెస్ విభాగలలో అక్టివ్ గా పని చేసే వారికీ ప్రభుత్వ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం వంటి పథకాలలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్దే ఎజెండా గా ముందుకు వెళదామని పిలుపునిచ్చారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మాట్లాడుతూ.....కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం సోషల్ మీడియా సమన్వయకర్తలదే ముఖ్య పాత్ర ఉంటుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ సోషల్ మీడియా సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ ఫేస్ బుక్, ఎక్స్, ఇన్ స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా మధ్యమాల ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయడం తో పాటు ప్రతిపక్షాల ద్వారా కలిగిన, కలుగుతున్న కష్టాలను, నష్టాలను వివరించాలన్నారు.ప్రతిపక్షాల అసత్య ప్రచాలను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. తన 30ఏళ్ల రాజకీయ జీవితంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ప్రజలకు సేవలందిస్తూ మచ్చలేని నాయకుడిగా పేరున్న కడియం శ్రీహరి గారిపై అసూయతో కొందరు పని లేని వ్యక్తులు అసత్యాలు ప్రచారాలు చేయాలని చూస్తున్నారు. కానీ వాటిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. 15 ఏళ్లుగా మా కడియం కుటుంబం వెన్నంటే ఉండి నిస్వార్థంగా పనిచేస్తున్న సోషల్ మీడియా వారియర్స్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధే కడియం శ్రీహరి గారి ధ్యేయం అన్నారు. 800 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నారని తెలియ జేసారు. కడియం శ్రీహరి కుటుంబ సభ్యుల గురించి ప్రతి ఒక్కరికి తెలుసని అన్నారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని ఆన్నారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్, యువజన కాంగ్రెస్ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరి వాడు

◆ అంబెడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

◆ మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి




**జనగామ నవభూమి ప్రతినిధి మే 11** భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి చెందినవాడు కాదని అందరివాడని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.ధర్మ సాగర్ మండలం కేశవనగర్ గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా పాల్గొని ఆవిష్కరించి పూల మాలలతో ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రపంచ మేధావి డా.బి.ఆర్ అంబేద్కర్ ఆనిఆన్నారు ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అయిన భారత దేశం నేటికి ఐక్యంగా ఉంది అంటే, భిన్నత్వంలో ఏకత్వ%శీ% గా కొనసాగు తుంథ%శీ%టే దానికి కారణం అంబేద్కర్ రాజ్యాంగం మాత్రమేనని వివరించారు. దేశంలోని అన్ని మతాలకు, కులాలకు, వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పించారని తెలిపారు. సమాజంలో అంటరాని తనాన్ని, కులవివక్షకు గురవుతున్న వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించిన మహనీయులు అంబేద్కర్ అని కొనియాడారు. ఆరిజర్వేషన్ల ద్వారానే విద్యా ఉద్యోగ ఆర్థిక,రాజకీయాలలో ఎదగ గలుగు తున్నామని తెలిపారు.సమసమాజ స్థాపనకు కృషిచేసిన అంబేద్కర్ పీడీత వర్గాల ఆరాధ్య దైవమని అన్నారు. కేవలం చదువుతోనే మన జీవితాలలో మార్పు వస్తుందని, ఉన్నత చదువులు చదివి పోటీ ప్రపంచంలో నిలబడేవిజ్ఞానాన్నిసంపాదించు కోవాలని సూచించారు.కేశవనగర్ చిన్న గ్రామమయినా రాజకీయంగా అండగా నిలబడుతుందన్నారు.25ఏళ్ల క్రితం తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే కేశవనగర్ గ్రామానికి రోడ్డు వచ్చిందని, ఇల్లువచ్చాయని అన్నారు.మళ్ళీ ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యంలోనే ఇల్లు వస్తున్నాయని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ అని ఉదరగొట్టి ఒక్కఇల్లు కూడా ఇవ్వలేదని ఏద్దేవాచేశారు. త్వరలోనే పెద్దపెండ్యాల నుండి కేశవనగర్ బీటి రోడ్డు మంజూరు చేస్తానని హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహాకమిటీ నాయకులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## నేడు భూపాలపల్లిలో బుద్ధ పౌర్ణమి అఖండ ధ్యానం



**జయశంకర్ భూపాలపల్లి/ మహాముత్తారం మే11 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం మంజూరు నగర్ ఏరియాలో సోమవారం రోజు బుద్ధ పౌర్ణమి సందర్భంగా 1000 క్వార్టర్స్ లోని సింగరేణి శివ సాయి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో ధ్యానం క్లాసు నిర్వహించబడునని పిరమిడ్ నిర్వాహకులు, జిల్లా పిరమిడ్ సొసైటీ ఉపాధ్యక్షురాల్లు భాగం సీతామహాలక్ష్మి, గాజుల సుజాత తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జ్ఞానదాత భూపాలపల్లి జిల్లా సీనియర్ పిరమిడ్ మాస్టర్ మహమ్మద్ అబ్దుల్ రహీం గారు హాజరై ధ్యాన, జ్ఞాన సందేశం ఇస్తారన్నారు. సమయం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అఖండ ధ్యానం మరియు అద్భుతమైన క్లాస్ ఉంటుందన్నారు. కావున జిల్లాలోని పిరమిడ్ మాస్టర్లు, ధ్యానులు సకాలంలో హాజరై బుద్ధ పౌర్ణమి ధ్యానం క్లాసును విజయవంతం చేయాలని వారు కోరారు. పూర్తి వివరాలకు 6304165970, 9000184840 ను సంప్రదించాలని కోరారు.

# వయోవృద్ధుల హక్కుల చట్టం 2007 గోడ పత్రికలను ప్రింట్ చేయించాలి

**గుడుగుంట్ల విద్యాసాగర్:-** సూర్యాపేట టౌన్, నవభూమి ప్రతినిధి:- వయోవృద్ధుల హక్కుల చట్టము 2007 ని గోడపత్రిక ప్రింట్ చేయించి సూర్యాపేట జిల్లా కలెక్టర్ చే ఆవిష్కరింప జేసి సూర్యాపేట జిల్లాలో సుమారు 60 గ్రామపంచాయతీ కార్యాలయాల పై కరపత్రిక లను గ్రామ గ్రామాలలో ఉన్న వయో వృద్ధులకు పంచి వారిని చైతన్య పరిచి మరియు 16 మండలాల్లో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలపై పోలీస్ స్టేషన్లో నోటీసు బోర్డు లకు వారి అనుమతితో అంటించాలి. మరియు కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ, డి.ఎస్.పి, మరియు సిఐ ల ఆఫీసులో ఆర్డీవో ఆఫీసుల పై కూడా అంటించి బహుళ ప్రచారం చేయుటలో టి.ఏ. ఎస్.సి.ఏ జిల్లా అధ్యక్షులు ఆర్య రామకృష్ణారెడ్డి వేసవిలో బాగా కష్టపడి రాష్ట్రం నే ముందు నడిపించడం పై వారిని ఈరోజు మున్సిపాలిటీ కార్యాలయంలో సభ్యుల సమక్షంలో సన్మానించనైనది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిగుంట్ల విద్యాసాగర్ సభ్యులు ముకుంద రెడ్డి, అన్నపూర్ణ, పిచ్చమ్మ, నాగిరెడ్డి, విజయమ్మ ముస్కుల గోవర్ధన్ రెడ్డి, మొదలు వారి సహాయ సహకారంతో అంటించి ఈ కార్యక్రమాన్ని విజయ పదంలో నడిపించాలి అని కోరారు.



## నేటి ప్రజావాణి తాత్కాలిక రద్దు


### భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**కాటారం,మే 11 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా యంత్రాంగం కాళేశ్వరం లో ఈ నెల 15 నుండి 26 వరకు జరిగే సరస్వతి పుష్కరాల విధుల నిర్వహణలో నిమగ్నమై ఉన్నందున మే 12 వ తేదీ సోమవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటన లో తెలియజేసాడు.ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు ఇవ్వడానికి కలెక్టర్ కార్యాలయానికి రావొద్దని సూచించారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినా ఝాన్సీరెడ్డి


### పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**పాలకుర్తి నవభూమి మే 11** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని రెడ్డి గార్డెన్లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఆదివారం పాల్గొనినూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని బాషరత్ ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదివారం జరిగిన వివహమహొత్సవా వేడుకలో పాల్గొన్నారు.మండలం కేంద్రంలోని మాంగళ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన వివహమహొత్సవ వేడుకలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.బొమ్మెర గ్రామంలో వివాహమహొత్సవ వేడుకల్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆదివారం పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగన్నా, మాజీ సర్పంచ్ యాకంత రావు, ప్రధాన కార్యదర్శి భార్గవ్, నియోజకవర్గ యువజన అధ్యక్షులు రాజేష్ నాయక్, మండల యువజన అధ్యక్షులు హరీష్, మెదరపు సుధాకర్, రమేష్, భాస్కర్, పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు, ఉన్నారు.

## లోలెవెల్ వంతెన తొలగించి హైలెవెల్ వంతెన నిర్మించాలని ప్రజల విజ్ఞప్తి

**మహాముత్తారం మే11 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని హాస్పిటల్ దగ్గరి వాగు లోలెవల్ వంతెనతో వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఒక మండల కేంద్రం, ఇక్కడ అన్ని కార్యాలయాలు ఉంటాయి, మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వారి అవసరాల కోసం వస్తూపోతూ ఉంటారు. వర్షాకాలం వస్తే వివిధ రంగాల ఉద్యోగులు వారి కార్యాలయాలకు రావాలంటే అకాల వర్షాలకు వాగు దాటనీయక జంకుతున్నారు. అత్యవసర పరిస్థితి ఏర్పడ్డ ఎక్కడి వారు అక్కడే ఉండాల్సిన పరిస్థితి నెలకొన్నది. గత సంవత్సరం క్రితం కురిసిన అకాల వర్షాలకు వాగు దగ్గర రోడ్డు తెగిపోయింది, గత ప్రభుత్వం తాత్కాలిక మరమ్మతులు చేసి వదిలిపెట్టారు, ఇప్పుడు ఆ రోడ్డుకు ఇరువైపులా పెద్ద అఖాతం లాంటి గుంతలు ఏర్పడ్డాయి. వర్షాకాలంలో ఈ వంతెన పై నుండి నీళ్లు జలపాతంలా పారుతూ వాహనదారులకు అడ్డంకిగా ఏర్పడుతుంది. వాగు దాటనియ్యదు. మళ్లీ వర్షాకాలం వస్తేనే ఈ వాగు గుర్తుకొస్తుంది కానీ అంతవరకు ఎవ్వరూ పట్టించుకునే నాధుడే లేడు, కాబట్టి ప్రస్తుత ప్రభుత్వమైన ఈ వంతెనను హై లెవెల్ వంతెనగా ఈ వేసవికాలంలోనే నిర్మించి ప్రజారవాణాకు సహకరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.







# సరస్వతి పుష్కర పనుల్లో నాణ్యత పాటించాలి

- ◆ అంతర్జాతీయ సమాజాన్ని ఆకర్షించేలా పుష్కర పండుగ ఉత్సవాలు జరగాలి.మంత్రి శ్రీధర్ బాబు
- ◆ రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు
- ◆ సరస్వతి పుష్కరాల కొరకు 35 కోట్లతో అభివృద్ధి పనులు
- ◆ సరస్వతి విగ్రహాన్ని ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి
- ◆ తొలి రోజే పలు పీఠాధిపతుల పుష్కర స్నానం
- ◆ జరుగుతున్న ఏర్పాట్ల పై అధికారులతో సమీక్ష సమావేశం





**కాటారం,మే 11 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లో ఈ నెల 15 నుండి ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనులను ఆదివారం రోజున ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పర్యవేక్షించారు. పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కాళేశ్వరం లో విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం,జ్ఞానతీర్థం,నదిలో భక్తుల స్నానం ఆచరించు ప్రదేశం,టెంట్ సిటీ తదితర అంశాలను పరిశీలించారు.అనతరం టెంట్ సిటీలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి రాక సందర్భంగా బందోబస్తు, పనులు పూర్తి చేయు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పనులు చాలా నెమ్మదిగా జరుగు తున్నాయని మీరే జవాబు చెప్పాలని అన్నారు.పట్టణం మొత్తాన్ని విద్యుద్దీకరణతో ముస్తాబు చేయాలని 12 రోజులు పండుగ వాతావరణం చేయాలని సూచించారు.సరస్వతి మాత విగ్రహాన్ని పూలతో అందంగా అలంకరణ చేయాలని తెలిపారు.పిండ ప్రధాన భవనం అసంపూర్తిగా ఉందని దేవాదాయ ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.భక్తులు హారతి కార్యక్రమాన్ని వీక్షించేందుకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులు నదిలోకి స్నానాలకు వెళ్ళడానికి తాత్కాలిక రహదారి ఏర్పాటుతో పాటు క్వియర్ మాట్ ఏర్పాటు చేయాలని తెలిపారు.భక్తులు నదిలోకి వెళ్లకుండా బారికేడ్స్,ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు.నదిలో 50 మంది గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచడంతో పాటు నాటు పడవలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.పుష్కరాలు సందర్భంగా మొట్ట మొదటి సారిగా కాలేశ్వరంలో టెంట్ సిటి ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమాలు సజావుగా,సక్రమంగా పకడ్బందీగా జరిగేందుకు మినిట్ టు మినిట్ కార్యక్రమం తయారు చేయాలని సూచించారు.హారతి కార్యక్రమం పర్యవేక్షణకు దేవాదాయశాఖ నుండి ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవానికి వస్తున్నారని అలాగే తదుపరి రోజుల్లో గవర్నర్, రాష్ట్ర మంత్రులు వచ్చే ఆవకాశం ఉన్నందున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. మహదేవపూర్ నుండి వీధి దీపాలు ఏర్పాటుతో పాటు డివైడర్లు మధ్యలో స్ట్రిప్ లైట్లు ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కు సూచించారు.రహదారులకు మరమ్మత్తులు నిర్వహించాలని ఎక్కడ గుంతలు ఉండద్దని ఆర్ అండ్ బి,జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు.తాత్కాలిక బస్టాండ్ వద్ద తాత్కాలిక లైటింగ్,మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు.పారిశు ద్ధ్యం చాలా ముఖ్యమని పట్టణం మొత్తం పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు.మరుగుదొడ్లు పరిశుభ్రత పాటించేందుకు ప్రతి 30 నిమిషాలకు పరిశుభ్రం చేసే విధంగా పర్యవేక్షకులను నియమించాలని ఆయన ఆదేశించారు.పనులు పర్యవేక్షణకు నియమించిన నోడల్ అధికారులు పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆయన ఆదేశించారు.పనులలో నాణ్యత పాటించాలని నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవని మంత్రి కాంట్రాక్టర్లు ను హెచ్చరించారు.ప్రత్యేక అధికారులు స్థానికంగా ఉండి పనులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఒక్క నిమిషం కూడా కరెంటు పోవద్దని కాటారం, బీరసాగర్ నుండి విద్యుత్ సరఫరా తీసుకోవాలని అన్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడితే తదుపరి చర్యలకు ఆరు జనరేటర్ లను 125 కేవీ జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు.దేవాలయం,100 గదుల సత్రంలో జనరేటర్లు ఏర్పాటు చేయాలని దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు. భక్తులకు ప్రతి రోజు అన్నదానం చేయాలని మంత్రి స్పష్టం చేశారు. భక్తులు నదిలోకి వెళ్ళు సందర్భంలో ఎండకు కాళ్లు కాలకుండా మ్యాట్స్ ఏర్పాటు చేయాలన్నారు. రంగులు వేసేందుకు ప్రత్యేకంగా జెఎన్టియు నుంచి సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పట్టణం మొత్తం విద్యుత్తు దీపాలతో సుందరీకరణ చేయాలని,పండుగ వాతావరణం ఉండాలని పేర్కొన్నారు.మెయిన్ ఘాట్ వద్ద ఆర్చి స్లాబు వేసినట్లు దేవాదాయ ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.పుష్కరాలు దగ్గర పడుతున్న సమయంలో ఎందుకు స్లాబు వేశారని, పని ఎలా అయిపోతుంది చెప్పండి అంటూ దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. స్లాబ్ చేయకుండా ఉండాల్సిందని భక్తులు నదిలోకి ఎలా వెళ్తారని అసంతృప్తి వ్యక్తం చేశారు.రవాణా సౌకర్య కల్పన కు క్యాబ్స్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.ట్రాఫిక్ ప్లాన్ ప్రక్కగా తయారు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్,దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ కిరణ్ ఖరే, దేవాదాయ శాఖ ఆర్జెసి రామకృష్ణారావు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్,విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,ఇరిగేషన్, పంచాయతీరాజ్,ఆర్ డబ్ల్యూఎస్,వైద్య,ఆర్అండ్ బి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.






### బూజల అక్కిరెడ్డి నరసమ్మ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా

# నిర్వహించిన కుటుంబ సభ్యులు



**వీపనగండ్ల మే 12 నవభూమి** మండల పరిధిలోని వెలగొండ గ్రామంలో బూజల నరసమ్మ అక్కిరెడ్డిల వంశీయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం వెలుగొండ గ్రామంలో కీర్తిశేషులు బూజల నరసమ్మ అక్కిరెడ్డిల దంపతుల వారసులు ఐదుగురు కూతుర్లు వారి, వారి సంతానం నేటికీ 23 జంటలుగా 124 మంది సంతానం కలిగి ఉన్నారు. ఆదివారం నిర్వహించిన కుటుంబా ఆత్మీయ సమ్మేళనానికి 113 మంది హాజరు కాగా, కొంతమంది అనివర్య కారణాల వలన రాలేకపోయారు.ఏది ఏమైనా, మే నెల రెండవ ఆదివారం ప్రపంచ తల్లి దినోత్సవం కావడంతో వారందరూ తమ అమ్మమ్మ వారి ఇంటిలో సమావేశం ఏర్పాటు చేసుకొని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని చిన్నంబావి మండల బిజెపి పార్టీ అధ్యక్షులైన జగ్గారీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బంధుమిత్రుల ఆత్మీయ సమ్మేళన విజయవంతం చేశారు.వివిధ ఉద్యోగాలలో, బిజినెస్ లో, విదేశాల్లో ఉన్న మునిమనవలు ఉన్నత చదువుల్లో బిజీగా ఉండే వారి కుటుంబ సభ్యులు వేసవి సెలవులు కావడంతో అలాగే ప్రపంచ మాతృ దినోత్సవ%శీ% ఆదివారం కలిసి రావడం, ఆ కుటుంబానికి ఒక వరం లాంటిది కుటుంబ సభ్యుల్లో పలువురు మాట్లాడుతూ... గత 50 సంవత్సరాలుగా ఒక ఇంటితో ఏర్పడ్డ వంశవృక్షం నేడు 122 మందితో వంశ మూలాలను, వారి మధురానుభూతులను నెమరు వేసుకుంటూ... ఆనందంగా గడిపారు.చిన్నారు ఆటపాటలతో కుటుంబ సభ్యులను అలరించారు. వారి కష్టసుఖాలను ఏకరూవు పెడుతూ ఆనందంగా గడిపారు. ఇందు భోజనం ఏర్పాటు చేసి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా గడిపారు. గతంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో కుటుంబాలు ఐక్యతగా సాగేవని, నేడు పట్టణీకరణ లో ఉమ్మడి కుటుంబాలకు దూరమై వ్యక్తిగత జీవితాలు కొనసాగుతున్నాయనీ పల్లెటూరు అనగానే అమ్మమ్మ ఊరు గుర్తొస్తాయని ఆవకాయ పచ్చడి, ముద్దపప్పు, చింతకాయ పచ్చడి, నాటుకోడి పులుసు, మధురమైన స్వీట్లు, తీపి వంటకాలు మరెన్నో జ్ఞాపకాలు గుర్తొస్తున్నాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ఆస్ట్రేలియా, అమెరికా, హైదరాబాద్ తదితర పట్టణాల నుండి కార్యక్రమానికి మునిమనవలు విచ్చేశారు.ఈ కార్యక్రమంలో జగ్గారి వెంకట్ రెడ్డి శకుంతలమ్మ,ప్రమిలమ్మ, జగ్గారి శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి,వెంకట కృష్ణారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, పురేందర్ రెడ్డి, శివానందరెడ్డి, మాధవరెడ్డి, మధు భాస్కర్ రెడ్డి,విశ్వేశ్వర రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుజాత, రాధా,సువర్ణ, లక్ష్మీదేవి, సరస్వతి, లక్ష్మి, అనురాధ,తులసి తదితరులు పాల్గొన్నారు.










## 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### సిఐటియు రాష్ట్ర నేత మల్లేశ్



**మిర్యాలగూడ నవభూమి మే 11:-** కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో కార్మిక కర్షక రైతు కూలీ, వ్యవసాయ కూలీల, కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు కొత్త చట్టాలు తీసుకొస్తుందని దాని ద్వారా కార్మిక సంక్షేమం నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త చట్టాలతో కనీసం కార్మిక సంఘాలు పెట్టుకునే పరిస్థితి ఉండదని కార్మిక సంక్షేమం హక్కులు కాలరాస్తాయని చెప్పారు. కొత్త చట్టాలు రద్దు అయ్యేంతవరకు కార్మికుల ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.రవినాయక్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, పాదూరి శశిధర్రెడ్డి, కెవిపిఎస్ జిల్లా నాయకులు రెమీడాల పరశురాములు, ఐద్వా జిల్లా నాయకులు గోవర్ధన, యుటీఎఫ్ నాయకులు బక్క శ్రీనివాసచారి, టప్రా జిల్లా నాయకులు వాడపల్లి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిల్లుట్ల సైదులు, రామారావు, సైదులు, కుఎన్ రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణమహొత్సవంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ దంపతులు

**మిర్యాలగూడ నవభూమి మే 11:-** శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రం పుట్టినరోజు సందర్భంగా స్వామి నక్షత్రం మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం వాడపల్లి లో వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి మహా క్షేత్రంలో ఆదివారం నిర్వహించిన స్వామి వారి కళ్యాణ మహొత్సవంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సతీమణి బత్తుల మాధవి స్వామి వారి కళ్యాణ మహొత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరిపై స్వామి ఆశీస్సులు ఉండాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..





## ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించాలి, బాధ్యతగా చూసుకోవాలి

**మిర్యాలగూడ(దామరచర్ల) నవభూమి, మే 11:-** సృష్టిలో తల్లిని ప్రేమను మించింది ఏమీ లేదని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు.మదర్స్ డే సందర్భంగా ఆదివారం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం దిలావూర్పూర్ గ్రామ పరిధిలోని కేతావత్ తండాలో తన తల్లి కేతావత్ హేషా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు దైవంతో సమానమని అన్నారు. ముఖ్యంగా అమ్మ లేకపోతే జననం లేదు గమనం లేదన్నారు.ఈ లోకంలో ప్రతి ఒక్కరికి తొలి గురువు తల్లేనని కొనియాడారు. పుట్టినప్పటి నుండి నడక నేర్పే వరకు ప్రతి అడుగులో అమ్మ పాలు పంచుకుంటుందని అన్నారు. ఈ ప్రపంచంలో తల్లి ప్రేమకు సమానమైనది మరొకటి లేదని స్పష్టం చేశారు.చిన్నప్పటినుంచి తమ పిల్లల కోసం ఎన్నో త్యాగాలు చేస్తారని గుర్తు చేశారు. తల్లిదండ్రులు కీ.శే. కేతావత్ వీర్యానాయక్- హేషా కష్టపడడం వల్లనే తాను స్థాయిలో ఉన్నానన్నారు.తల్లులకు మదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

## అమరులైన వీర జవాన్ల చిత్రాలు గీసి బాల చిత్రకారుల నివాళులు





**మిర్యాలగూడ నవభూమి, మే 11:-** భారత్-పాక్ యుద్ధ సమయంలో పాక్ సైన్యాన్ని ఎదిరించి దేశం కోసం పోరాడి సరిహద్దుల్లో వీరమరణం పొందిన మురళీ నాయక్ కు విజయ్ చిత్రకళా శిక్షణ తరగతుల విద్యార్థులు నాయక్ చిత్రాలను తమ భావాలకు అనుగుణంగా తన ధైర్య సాహసాలను మన దేశ రక్షణకు వెచ్చించి ఎందరికో దేశభక్తి స్ఫూర్తిని రగిలించి మరువలేని త్యాగనిరతికి గుర్తుగా కె.రిత్విక్ రెడ్డి, జి.వరేణ్యారెడ్డి, పి.ఆధ్యా, కే.లిఖిత, బి.ఉజ్వల, సిహెచ్. శృతి, కీర్తన, సాయి, కార్తీక్, సిహెచ్. మోక్షిత్, పి.ఆర్య, ఎన్. సాత్వికలు చిత్రరూపాలుగా తీర్చిదిద్ది జై జవాన్, జై భారత్, వందేమాతరం అంటూ అశ్రునివాళులు అర్పించారు. కార్యక్రమంలో చిత్రకారుడు ఇనుగుర్తి విజయ్ కుమార్ పాల్గొన్నారు

## శ్రీశ్రీ కళావేదికలో ప్రపంచ సాహితి సంబరాలు

### యువ రచయిత జక్కుల గణేష్‌కు ఘనంగా సన్మానం





**అశ్వాపురం మే 11 నవభూమి:** ప్రపంచంలో అతి పెద్ద సాహిత్య సంస్థగా పేరొంది సాహిత్య చరిత్రలో ప్రభంజనం సృష్టించిన ఐ ఎస్ ఓ గుర్తింపు పొంది తెలుగు భాష, తెలుగు సాహిత్యం, తెలుగు కళలు పరిరక్షణ నిరంతరాయంగా సాహిత్య కార్యక్రమాలతో దూసుకువెళ్తున్న శ్రీ శ్రీ కళావేదిక మే 10,11 తేదీలలో నిర్వహించిన ప్రపంచ సాహితీ సంబరాలు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, ఒరిస్సా, ఛత్తీస్గఢ్, గుజరాత్, చెన్నై, కర్ణాటక, రాష్ట్రాల నుండి సుమారు 1000 మందికి పైగా కవులు కళాకారులు, రచయితలు పాల్గొన్నారు. వీరిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గొల్లగూడెం గ్రామం, అశ్వాపురం మండలం నుండి యువ రచయిత జక్కుల గణేష్ ని రైతు నిజంగా రాజేనా? అనే అంశం మీద కవితా ప్రతిభ చూపినందుకు సాహిత్య రంగం మీద తనకున్న మక్కువకు మెచ్చి శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ సి యి ఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ , ప్రపంచ ప్రసిద్ధ గజల్ గాయకులు గజల్ శ్రీనివాస్, శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ సమన్వయ కర్త కొల్లి రమాదేవి, జాతీయ మహిళ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, చిట్టె లలిత, సాహితీ సంబరాల కన్వీనర్ పార్థ సారథి ఇతర రాష్ట్ర కమిటీ సభ్యులు బహుమతి ప్రధానం చేసి ఘనంగా సన్మానం చేశారు. పుస్తక ఆవిష్కరణలో భాగంగా తన కొత్త తొవ్వ పుస్తకం మొదటి పుస్తకం కె.సీతారాములు ధబరకమే ఐక్యవేదిక అధ్యక్షులు ఖమ్మం వారు యువ రచయితకి ఇచ్చి ప్రశంసించారు. చిన్న వయసులోనే తనకి సాహిత్యం మీద ఉన్న పట్టును మెచ్చి అంచలంచెలుగా అనతి కాలంలో లోనే గొప్ప కీర్తి ప్రతిష్ట సంపాదించాలని పూల మాల, కిరీటం, శాలువ, మెమెంటో తో సత్కరించారు. ఇంతటి ఘనత సాధించినందుకు తల్లిదండ్రులు, తన తోటి మిత్రులు సన్నిహితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

## కోయగూడెం ఓసి పిఓకు సమ్మె నోటీస్ అందజేసిన టియుసిఐ

**టేకులపల్లి మే 11 నవభూమి ప్రతినిధి:** ఈ నెల 20న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో కోయగూడెం ఓసీ నుంచి బొగ్గు టిప్పర్ల ద్వారా ఇల్లందు, కొత్తగూడెం నవభారత్, బిపిఎల్ తదితరాలకు ట్రాన్స్పోర్ట్ చేస్తున్న డ్రైవర్లు సమ్మెలో పాల్గొంటున్నారని కోయగూడెం ఓసి ప్రాజెక్టు అధికారి గోవిందరావు, టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు లకు టియుసిఐ నాయకులు ఆదివారం సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి షేకేయాకుబ్ షావలి, మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న మాట్లాడుతూ, కేంద్రం సర్కార్ యాక్సిడెంట్లకు డ్రైవర్లని దోషులుగా చేస్తుందన్నారు. మోటార్ హిట్ అండ్ డ్రైవ్ చట్టాన్ని తెచ్చి డ్రైవర్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు మే 20న నిర్వహిస్తున్న ఒకరోజు సమ్మెను జయప్రదం చేయాలని కేటిసి టిప్పర్ డ్రైవర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుపుల సుందర్, బ్రాంచ్ కార్యదర్శి గూగులోత్ మధార్ పాల్గొన్నారు.

## యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో యాదవులకు

# రాజకీయ అవగాహన తరగతులు







**నల్లగొండ, నవభూమి, మే 11,**యాదవ సంఘం భవనం గాంధీనగర్ నల్లగొండ పట్టణంలో లిజిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్,ప్రధాన కార్యదర్శి నడ్డి బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ముఖ్యఅతిథిగా నల్లగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ పిల్లి రామరాజు యాదవ్, విశిష్ట అతిదిగా శ్రీ చలకాని వెంకట్ యాదవ్ గారులి ,భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యదర్శి చీర పంకజ్ యాదవ్ యాదవ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బొబ్బల గోపాలకృష్ణ యాదవ్ మరియు విద్యావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ దూదిమెట్ల శ్రీనివాస్ యాదవ్ హాజరైనారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్వి యాదవ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అల్లి వేణు యాదవ్, సుభాష్ యాదవ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ దుడుకు లక్ష్మీనారాయణ యాదవ్ లు హాజరైనారు.అదేవిధంగా రామన్నపేట మండల మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి ఏర్పుల రేణుక యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ యాదవ్ హాజరైనారు.యాదవులకు రాజకీయ అవగాహన తరగతులలో భాగంగా క్రింది అంశాలపై వక్తలు ప్రసంగించి ఎంతో చైతన్య స్ఫూర్తిని అందించారు అందులో భాగంగా...1. ప్రస్తుత పరిస్థితుల్లో యాదవుల రాజకీయ అభివృద్ధికి విద్యావంతుల పాత్ర - వక్త అల్లి సైదులు యాదవ్ 2. ప్రస్తుత రిజర్వేషన్స్ రోస్టర్స్ విధానం- వక్త శ్రీ చిరుబోయిన బాలరాజు యాదవ్ 3. యాదవ సమాజంలో విద్యావంతుల పాత్ర వక్త డాక్టర్ దూదిమెట్ల శ్రీనివాస్ యాదవ్ 4. రాజ్యాంగం సమకాలిన రాజకీయాలు భక్త శ్రీ చలకాని వెంకట్ యాదవ్ 5. మహిళా రిజర్వేషన్స్ సబ్ కోట వక్త శ్రీ డాక్టర్ బి రమాదేవి యాదవ్ ప్రధానవక్త విశిష్ట అతిథిచలకాని వెంకట్ యాదవ్ మాట్లాడుతూ విద్యా వైద్య రాజకీయ ఆర్థిక రంగాల్లో యాదవుల జనాభా దామాషా ప్రకారం తమ వాటా తనకు దక్కేదాకా పోరాటం చేస్తామని చెప్పారు.ఈ దేశంలో రాష్ట్రంలో అగ్రకులాలు అగ్రవర్గాలు యాదవులకు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా అనగా తొక్కుతున్నారని వీటికి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.జన గణన చేపడుతున్న కేంద్ర ప్రభుత్వం కుల గణనను కూడా చేపట్టి దిగువ స్థాయిలో అనగదొక్కబడిన కులాల్ని ఆర్థికంగా బలోపేతం చేయాలని కోరారు.అదేవిధంగా యాదవ విద్యార్థులు ఉన్నతమైన ఉద్యోగాల్ని పొందటంలోనూ ఉన్నతమైన ఉపాధి అవకాశాలు పొందటంలోనూ శ్రీకృష్ణ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యాదవ విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు అందుకుగాను జిల్లాలోని యాదవులు తమ వంతు ఆర్థిక సహకారాన్ని అందించాలని కోరారు.

## రాష్ట్రంలో మిస్ వరల్డ్

# అందాల పోటీలను విరమించుకోవాలి



**మిర్యాలగూడ నవభూమి మే 12:-** తెలంగాణ ప్రభుత్వం మిస్ వరల్డ్ అందాల పోటీలను ఉపసంహరించుకోవాలని అఖిల భారత మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు పోలేబోయిన వరలక్ష్మి కోరారు. ఆదివారం విలేఖరులతో మాట్లాడుతూ పోటీలకు కోట్లాది రూపాయలను కేటాయిస్తూ, ఇది రాష్ట్రానికి చాలా లాభదాయకమని రెవెన్యూ జనరేటింగ్ ప్రాజెక్ట్ అని దండోరా వేస్తున్నారని, ఇది తెలంగాణా పర్యాటక రంగానికి గొప్ప అవకాశమని, తెలంగాణ ఆహారం, ఆథిత్యం, పర్యాటకం, చేనేత వస్త్రాలు, పెట్టుబడులు వంటి రంగాలలో అభివృద్ధికి ఇది అవకాశమని ఊదరగొడుతున్నారని ఎద్దేవా చేశారు.మిస్ వరల్డ్ అందాల పోటీలు ఎవరికి ? ఎవరి కోసం? జరుగుతున్నాయని ప్రశ్నించారు. ప్రపంచీకరణ తర్వాత కార్పొరేట్ కంపెనీలు తమ ఉత్పత్తులను లాభసాటిగా అమ్ముకోవడానికి అతి పెద్ద మార్కెట్ అయినా భారతదేశం వైపు దృష్టి సారించాయన్నారు. మన దేశ మహిళలు ఐశ్వర్య రాయ్, సుస్మితాసేన్ యుక్తాముఖి? ప్రియాంక చోప్రా, డయానా హెడెన్, మానుషి చిల్లర్లను మిస్ వరల్డ్ గా ఎన్నుకోవడం యాదృచ్ఛికమేమీ కాదని, శ్రమైక జీవన సౌందర్యానికి ప్రాధాన్యతనిచ్చే మహిళలను తల్లి, చెల్లిగా గౌరవించే దేశంలో అర్ధ నగ్నంగా, అందంగా కొలిచి సౌందర్యవతులుగా ప్రకటించే మిస్ వరల్డ్ పోటీలను దేశపు మహిళలు ఎంత మాత్రం సహించరని వారి ఆత్మ గౌరవానికి భంగకరమైనదన్నారు.స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు గడిచినా ఇంకా 26% అక్షర జ్ఞానానికి దూరంగా, పేదరికంలో 143 దేశాలలో 136వ దేశంగా ఆకలి సూచీలో 116 దేశాల్లో 101 గా ఉన్న దేశంలో 80 కోట్ల మంది ప్రజలు ఆహార భద్రత పథకంలో రేషన్ బియ్యం కొరకు ఎదురుచూస్తున్న మన దేశంలో అందాల పోటీలు ఎవరికోసమన్నారు.కృత్రిమ సాధనాల ద్వారా రంగు, ఎత్తు పెంచుకోవచ్చున్నారు. అన్న భ్రమలను మహిళలు, పిల్లలు, యువతలో పెంపొందించడమే లక్ష్యంగా అడ్వర్టైజ్మెంట్లకు పనికొచ్చే అందాల భామలను ఫ్యాషన్ ప్రపంచం ప్రచార సాధనాలుగా ఉపయోగించుకుంటున్నదన్నరు. అండర్ వేర్లు, మోటార్లు, బైకులు, సాఫ్ట్ డ్రింకులు ఒకటేమిటి సమస్త వస్తువులకు అర్ధనగ్న భామల బొమ్మలే కోట్ల రూపాయల రిమ్యునరేషన్ తీసుకొని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రచారాల చట్రం నుండి తప్పించుకోవటం అసాధ్యమన్నారు. కార్పొరేటు వ్యాపార సంస్థల ప్రచారానికి స్థానిక ఉత్పత్తులు, చేతివృత్తులు అంతరించిపోయినవని అస్తిత్వాలను తుడిచి పెట్టేస్తుందన్నారు.అందాల పోటీల మీద పెట్టే ఖర్చుతో గ్రామీణ హాస్టల్లల్లో, పాఠశాలల్లో, మంచినీళు ,, టాయిలెట్ సౌకర్యాలను, వైద్య సౌకర్యాలను, చారిత్రక ప్రదేశాలలో వసతులను, భద్రతను మెరుగుపరచవచ్చున్నారు. మహిళలకు ,యువతకు వ్యాయామశాలలు, గ్రంథాలయాలు ఏర్పాటు చేయవచ్చు. పనిలో శిక్షణ ,పని నైపుణ్యాలను పెంచవచ్చున్నారు. నిరర్థక అందాల ప్రదర్శనల బదులు క్రీడా నైపుణ్యాలు, వృత్తి సామర్థ్యాలు, శ్రమ, సమర్థతల ప్రదర్శనలు ఏర్పాటు చేయవచ్చున్నారు. పరిశుభ్రమైన పరిసరాలు, కలుషితం కాని ఆహారం, ఆటపాటలు, వ్యాయామంతో ఆరోగ్యంగా, దృఢంగా ఉండటం వలన ఉత్పాదకత పెంచి దేశ అభివృద్ధిలో భాగస్వాముల మౌదామని పిలుపునిచ్చారు. తెలంగాణ సంస్కృతి పని నైపుణ్యాలని, ఇప్పుడు జరుగుతున్న అందాల పోటీలు క్రిమీ సెక్షన్ వని, ఈ అందాల భామలను గంటసేపు ఉపాధి హామీ పనికి పంపిస్తే వాళ్ళ అందం ఏమిటో తెలిసి పోతుందన్నారు. నాగార్జునసాగర్ బుద్ధవనంలో జరగనున్న ప్రపంచ అందాల సుందరిల పర్యటనను తక్షణమే ఉపసంహరించుకోవాలని లేకుంటే తెలంగాణ సమాజం అడ్డుకోవాల్సి వస్తుందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఒన్ టౌన్ అధ్యక్షులు కౌసల్య, కార్యదర్శి అరుణ, మణెమ్మ, కళమ్మ, నిర్మల పాల్గొన్నారు.

## పార్టీ విస్తరణకు సిపిఐ శ్రేణులు కృషి చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

**కొత్తగూడెం మే 11నవభూమి ప్రతినిధి:** పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించేవిధంగా కృషి చేయడం ద్వారా పార్టీ విస్తరణకు నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలనీ సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని రామవరం సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కార్మికవర్గానికి, పేదప్రజలకు అనునిత్యం సేవలందించేది కమ్యూనిస్టు పార్టీ, ఏఐటీయూసీనేనని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదని, ప్రజలకు అందించిన సేవల ఫలితంగాలో రోజురోజుకు జనాదరణ పెరుగుతుందని అన్నారు. కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని,ఎమ్మెల్యే కూనంనేని కృషితో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో నాయకులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు,భూక్యా శ్రీను, ఎస్ కె ఫహీమ్, పాటి మోహన్, మాతంగి లింగయ్య, మాటేటి గోపాల్, గురుమూర్తి, గోపి, తూముల శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, ఖయూమ్, నగేష్, అంకూస్, సింగిరాల రమేష్, దాసు, జలీల్, రణధీర్, మర్రి కృష్ణ, విజయలక్ష్మి, దార లక్ష్మి, శంకర్, దాట్ల శ్రవణ్, అలీం, అనీఫ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




## హెవీ వాటర్ ప్లాంట్‌లో పోలీస్ మాక్ డ్రిల్

**కొత్తగూడెం / అశ్వాపురం మే 11 నవభూమి ప్రతినిధి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో అశ్వాపురం హెవీ వాటర్ ప్లాంట్ లో శనివారం మాక్ డ్రిల్ ను నిర్వహించారు. ఏదైనా అత్యవసర సమయంలో లేదా ఆకస్మిక దాడి జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సందర్భానుసారంగా రక్షణ కొరకు తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి తెలియపరుస్తూ ఈ మాక్ డ్రిల్ ను ఏర్పాటు చేశామని డిఎస్పీ రవీందర్ రెడ్డి వెల్లడించారు. భారజల కేంద్రంలో ఉద్యోగులు పనిచేసే చోట, కాలనీలో నివసించే వారి కుటుంబాలు అత్యవసర సమయంలో అలారం సిస్టంను వినియోగించినప్పుడు పాటించవలసిన నియమ నిబంధనల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ కమాండెంట్ అమిత్ కుమార్, మణుగూరు డి ఎస్పీ ఆర్ రవీంద్ర రెడ్డి, అశ్వాపురం సిఐ జి అశోక్, ఎస్ఐ మధు ప్రసాద్ సిఐఎస్ఎఫ్ సిబ్బంది అశ్వాపురం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## భారత సాయుధ దళాలకు ఒక నెల వేతనం విరాళం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య



**అశ్వాపురం మే 11 నవభూమి:** తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ సరిహద్దులను కాపాడుతూ, ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో విరోచితంగా పోరాడుతున్న భారత సాయుధ దళాలకు మద్దతుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ లు, ఎమ్మెల్సీ లకు భారత సాయుధ బలగాలకు సహకారంగా తన ఒక నెల వేతనాన్ని జాతీయ రక్షణ నిధి (ఎన్ డి ఎఫ్) కి విరాళంగా ఇవ్వడంపై మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశం కోసం ప్రాణాలు లెక్కచేయకుండా పోరాడుతున్న దళాలకు ప్రతి ఒక్క భారతీయుడు మద్దతు తెలిపి అండగా నిలబడాలన్నారు. జాతీయ రక్షణ నిధికి విరాళం అందజేసి అండగా నిలిచి గొప్ప మనసు చాటుకున్న సీఎం, మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీలు, ఎమ్మెల్సీ లకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, తూము వీరరాఘవులు, నాయకులు భద్రారెడ్డి, ఆవుల రవి, బేతం బాబు, సామకూరీ వెంకన్న, బారాజు సంపత్, హర్ష, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడుఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి,సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**తిరుమలాయపాలెం నవభూమి మే 11** నేడుఉదయం 10.00గంటలకు తిరుమలాయపాలెం ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణలక్ష్మి మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరవుతారని కావున తిరుమలాయపాలెం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సకాలంలో హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.లబ్ధిదారులు ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకుని రావాలన్నారు

## నేడుఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**తిరుమలాయపాలెం నవభూమి మే 11** నేడుఉదయం 10.00గంటలకు తిరుమలాయపాలెం ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణలక్ష్మి మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేస్తున్నట్లు మండల తాసిల్దార్ జి సుధీర్ ఓ ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరవుతారని కావున తిరుమలాయపాలెం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులు, సకాలంలో హాజరు కావాల్సిందిగా కోరారు.లబ్ధిదారులు ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకుని రావాలని ఆయన తెలిపారు

## ఎప్సెట్ ఫలితాలలో సత్తా చాటిన శ్రీ చైతన్య

**ఖమ్మం, నవభూమి మే 11:** తెలంగాణ ఎఫ్సెట్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ మారుతున్న పరీక్షా విదానలకు అనుగుణంగా విద్యార్థుల ప్రతిభను వెలికితీసె తులనాత్మక విద్యాప్రణాళికతో పాటు రాష్ట్రంలోనే బెస్ట్ అనదగ్గ లెక్చరర్ల విద్యాబోధనను అందిస్తూ, నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉంచుతూ వారి నైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు సమిక్షించడం వల్లనే తమ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులను సూనాయాసంగా సాధించగలిగారని తెలిపారు. విద్యాసంస్థల డైరెక్టస్ శ్రీవిద్య మాట్లాడుతూ మారుతున్న విధానాలకు అనుగుణంగా విద్యా ప్రణాళికను తయారు చేసి దానికి తగిన అత్యుత్తమ స్థాయి బోధన సిబ్బందిని విద్యార్థులకు కల్పించడం వలన కఠినమైన ప్రశ్నపత్రాలు మరియు పెరుగుతున్న తీవ్ర పోటీల నేపాధ్యములో సైతం తమ విద్యార్థులు రాష్ట్ర మరియు జాతీయ స్థాయి ప్రతిష్టాత్మకమైన పోటీ పరీక్షలలో సునాయాసంగా టాప్ ర్యాంకులను సాధించగలుగుతున్నారని అన్నారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టస్ మల్లెంపాటి శ్రీవిద్య, అకడమిక్ డైరెక్టస్ బి. సాయిగీతిక, డి.జి.యమ్ సి. హెచ్. చేతన్ మాథుర్, ఎగ్జిక్యూటివ్ డీన్ ఎన్.ఆర్.యస్.డి వర్మ, డీన్ జె.కృష్ణ, ఎ.జి.యం.లు సి. హెచ్. బ్రహ్మం, జి. ప్రకాష్, జి. గోపాలక్రిష్ణ, ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

